

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

శనివారం 16 డిసెంబర్ 2023

## జిల్లాలో విక్ సిత్ భారత్ సంకల్ప్ యాత్రను విజయవంతం చేయాలి

### కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ డైరెక్టర్ పౌసుమి బసు



వివరాలు 4లో

## సర్పంచులు చరిత్రలో నిలుస్తారు

- అడవి పందులు కోతుల బెడద నుంచి కాపాడాలి
- చివరి మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సర్పంచులు
- సమావేశానికి హాజరైన సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు
- చివరి సమావేశం సందర్భంగా గ్రూప్ ఫోటో దిగిన సభ్యులు



వివరాలు 4లో

## చలో మెదక్ విజయవంతం చేయండి

– నాలుగవ రోజుకు చేరిన పోస్టల్ ఉద్యోగుల సమ్మె



వివరాలు 5లో

## గ్రామపంచాయతీ ఎన్నికల నగారా మోగనుందా..?

- గ్రామాలలో మొదలైన ఎన్నికల వాతావరణం.
- ఎవరికి వారే రంగానికి సిద్ధమవుతున్న గ్రామస్థాయి నేతలు.







సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; గ్రామాలలో అప్పుడే ఎన్నికల వేడి మొదలయ్యింది.జనవరి 31 తో గ్రామపంచాయతీ పాలకవర్గాల గడువు ముగియనుంది.దీన్ని దృష్టిలో పెట్టుకున్న ఎలక్షన్ కమిషన్ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల కార్యచరణను ప్రారంభించినట్లు తెలుస్తుంది.దీంతో గ్రామాలలోని నాయకులు ఎవరికి వారే ఎన్నికల బరిలో నిలవాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.గత నెల 30న తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికలు ముగిసి నూతన ప్రభుత్వం ఏర్పడింది. అలాగే గ్రామ పంచాయతీ పాలకవర్గాల గడువు ముగుస్తుండటంతో ఎన్నికలు నిర్వహించాలన్న కృతనిశ్చయంతో ఎలక్షన్ కమిషన్ ఉన్నట్టు తెలుస్తుంది. ఒకవేళ ఏదైనా కారణాలవల్ల ఎన్నికలు వాయిదా పడితే ప్రత్యేక అధికారుల పాలన నిర్వహించవలసి ఉంటుంది.అయితే ప్రస్తుతం రెవెన్యూ శాఖలో వీ.ఆర్.ఏ వ్యవస్థ రద్దవడం ఆర్ఐ స్థాయి అధికారులపై పని భారం పెరగడంతో ఒకవేళ ప్రత్యేక అధికారి పాలన వస్తే ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంది

వివరాలు 2లో

# 'వాల్యూ జోన్' హైపర్ మార్ట్

### వాల్యూ జోన్ హైపర్ మార్ట్ బ్రాండ్ అంబాసిడర్ నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా ప్రారంభోత్సవం.

### హైదరాబాద్ లోనే మొట్టమొదటి అతిపెద్ద ఔట్లెట్ మాల్

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; భారత రీటైల్ వాణిజ్య వ్యవస్థ సరికొత్త రూపు సంతరించుకుంటోంది. ఈ పరిణామ క్రమంలో భాగంగా, భవిష్యత్తులో 'ఔట్ లెట్మాల్స్' నిస్సందేహంగా ప్రధాన పాత్రను పోషించే సమయం ఆసన్నమయింది.ఈ నేపథ్యంలో వాల్యూ జోన్' విశ్వనగరమైనహైదరాబాద్ లో మొట్టమొదటి అతిపెద్ద ఔట్లెట్ మాల్గా చరిత్రను సృష్టించబోతోంది.వర్తక, వాణిజ్యాలలో సుదూర దృష్టి కలిగిన పి.వెంకటేశ్వర్లు, ఎస్.రాజమౌళి, టి.ప్రసాదరావు, దివంగత పి.సత్యనారాయణ గార్ల క్రియాశీలక సారథ్యంలో 'వాల్యూ జోన్ హైపర్ మార్ట్'రూపుదిద్దుకుని, నేడు శుభారంభం చేసుకుంటోంది.




వివరాలు 2లో

## ఇష్టానుసారంగా వెంచర్లు..!

మనోహరాబాద్, మేజర్ న్యూస్ ; మనోహరాబాద్ మండలంలో పలు గ్రామాల్లో వెంచర్లతో రోజురోజుకు వ్యవసాయం అంతరిస్తుంది, చెరువులు కుంటలు కట్టు కాల్వలే టార్గెట్ గా భూముల కొనుగోలు చేసి విచ్చలవిడిగా వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్, మండలంలో జాతీయ రహదారి పక్కన నల్లరేగడి భూములు వందల ఎకరాల కొనుగోలు చేసి అనుమతి లేకుండా లేఅవుట్లు ఏర్పాటు చేసి అమ్ముతున్నారు. కొన్ని లేఔట్లలో పంచాయతీ అనుమతి హెచ్ఎండిఏ అనుమతులు లేకుండా అమ్ముతున్నారు. తక్కువ రేటుతో కొనుగోలు చేసి వాటిని హైదరాబాదుకు చెందిన కొంతమంది అమాయక ప్రజలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు.

వివరాలు 2లో



- అంతరిస్తున్న వ్యవసాయం
- అనుమతులేని వెంచర్ల పై అధికారులు చర్యలు తీసుకోరా ?
- చెరువుకుంటల పక్కనే కబ్జా చేస్తూ వేయించర్ల ఏర్పాటు

# గ్రామపంచాయతీ ఎన్నికల నగారా మోగనుందా..?

- గ్రామాలలో మొదలైన ఎన్నికల వాతావరణం.
- ఎవరికి వారే రంగానికి సిద్ధమవుతున్న గ్రామస్థాయి నేతలు.

*మొదటిపేజీ తరువాయి...*

వీటన్నింటిని దృష్టిలో పెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలను గడువు ప్రకారమే నిర్వహించాలన్న ఉద్దేశంతో ఉన్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా గడువు ప్రకారం ఎన్నికలు నిర్వహించి గ్రామస్థాయిలో కొత్త ప్రభుత్వ పథకాలను పటిష్టంగా అమలు చేసి ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఉన్నట్లు తెలుస్తుంది. గ్రామపంచాయతీల గడువు ముగుస్తుండటంతో సర్పంచ్ లకు చెక్ పవర్ రద్దు చేశారు. అంతేకాకుండా గత రెండు నెలలుగా శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ తదితర అంశాలతో అభివృద్ధి ఆగిపోయింది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం గ్రామ సర్పంచ్ ఎన్నికలను నిర్వహించే దిశగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం.

## ఎవరికి వారే రంగానికి సిద్ధం.

గత ఐదు సంవత్సరాల క్రితం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి తక్కువ మెజారిటీతో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యులు అప్పుడే ఎవరికి వారే రంగానికి సిద్ధమవుతున్నారు. ఒకవేళ ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తే తాము ఎలాగైనా గెలవాలన్న దృఢ సంకల్పంతో అప్పుడే కాలనీలలో తాయిలాల,ప్రలోభాల ఎర విసురుతున్నారు. అయితే కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయడం వల్ల ఎక్కడ రిజర్వేషన్లను మారుస్తారో అన్న అనుమానం ఆయనేతల్లో ఉన్నా ఎలాగైనా గ్రామస్తుల మనసు గెలిచి గెలవాలన్న కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నారు. మరికొందరు నాయకులు ఒక అడుగు ముందుకు వేసి మందు పార్టీలు ఇవ్వడం వారి పరిధిలోని ఓటర్లకు ఏదైనా సమస్య వస్తే అన్నీ తామై చూసుకుంటున్నారు. మొత్తానికి అనుకున్నది అనుకున్నట్లు జరిగి సమయానికి గ్రామపంచాయతీ పాలకవర్గాల ఎన్నికలు జరిగితే రాష్ట్రంలో ఏర్పడ్డ కొత్త ప్రభుత్వం ద్వారా గ్రామాలలో అభివృద్ధిని సాధించాలని చూస్తున్న నాయకుల అంచనాలు నిజం కానున్నాయా లేదా. ప్రత్యేక అధికారులు పాలనలో మరికొన్ని నెలలు ఆగాల్సిందేనా చూడాలి.

# ఇష్టానుసారంగా వెంచర్లు..!

*మొదటిపేజీ తరువాయి...*

దీంతో రోజురోజుకు వ్యవసాయం అంతరిస్తుంది. కొన్ని రోజుల తర్వాత వ్యవసాయం ఉండదేమో అని పలువురు ప్రజలు రైతులు వాపోతున్నారు. లేఅవుట్లు ఏర్పాటు చేసి అనుమతులు పొందకుండా యదేచ్ఛగా అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ప్లాట్లు కొన్న ప్రజలు అనుమతి లేకపోవడంతో కంగు తింటున్నారు. మేజర్ గ్రామపంచాయతీ అయినా కల్లాకల్, హైదరాబాదుకు దగ్గరగా ఉండటంతో ఎక్కువ అమ్మకాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారికి దగ్గరలో ఉన్న వెంచర్లలో డబుల్ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. అనుమతులు లేకుండా లేఅవుట్లు అమ్మకాలు జరుగుతున్నాయంటే ఇక్కడ అధికారుల చేతివాటం ఎక్కువగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. అనుమతి లేని లేఅవుట్లపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు సెటిల్మెంట్ లతో అందిన కాడికి దోచుకుంటున్నారు. చెరువు కుంటల పక్కనే భూములు కొనుక్కొని వాటిని యదవచ్చాగా కబ్జా చేస్తున్నారు సంబంధిత అధికారులు సెటిల్మెంట్తో సరిపెట్టి కళ్ళు మూసుకుంటున్నారు. వేంచర్లల్లో ప్లాట్లు కొన్నవారు చెరువు భూమి అని తెలిసేసరికి మోసపోయామని అంటున్నారు. ఎటు చూసినా రియాల్టారు ఒకవైపు రైతును ప్లాట్లు కొనుగోలు చేసే వారిని భారీగా మోసం చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. చర్యలు తీసుకోవలసిన అధికారులే అందిన కాడికి దోచుకుంటున్నారని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. రియాల్టర్లు పలు హోటళ్లల్లో అధికారులతో సెటిల్మెంట్ చేస్తున్నట్లు ప్రాథమిక సమాచారం. కొన్ని వెంచర్లకు ఎల్ పి నంబర్లు లేకున్నా హెచ్ఎండి అనుమతి లేకున్నా అమ్మకాలు కొనసాగిస్తున్నారు. అనుమతి తీసుకోకుండా ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ అధికారులతో కమిట్మెంట్ అవుతున్నట్టు సమాచారం. అనుమతి లేని వెంచర్లపై చర్యలు తీసుకోవలసిన అధికారులే ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.



# 'వాల్యూ జోన్' హైపర్ మార్ట్

వాల్యూ జోన్ హైపర్ మార్ట్ బ్రాండ్ అంబాసిడర్ నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా ప్రారంభోత్సవం.

## హైదరాబాద్ లోనే మొట్టమొదటి అతిపెద్ద ఔట్లెట్ మాల్

*మొదటిపేజీ తరువాయి...*

ఈసంస్థకు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్న ప్రఖ్యాత నటులు నందమూరి బాలకృష్ణ తమ చేతుల మీదుగావినూత్నమైన ఉత్సాహంతో, వెల్లువెత్తిన వేడుకల మధ్య హైదరాబాద్లోనే మొట్టమొదటి అతిపెద్ద ఔట్లెట్ మాల్ అయిన 'వాల్యూజోన్ హైపర్ మార్ట్'కు నేడు శుభారంభం చేస్తున్నారు. అంతేకాదు ఈ సంస్థ ప్రాముఖ్యాన్ని మన బాలయ్య -టీవీ, థియేటర్ఔట్ డోర్, సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్ ఫారం వంటి బహుళ మాధ్యమాల ద్వారా వినియోగదారులకు వివరిస్తున్నారు. అచ్చమైన విలువకు, స్వచ్ఛమైన నాణ్యతకు పెద్దపీట వేసే విజ్ఞానవంతులైన వినియోగదారుల అన్ని రకాల కొనుగోళ్లకుఆకర్షణీయమైన గమ్యం- 'వాల్యూ జోన్ హైపర్ మార్ట్' గ్లోబల్ బ్రాండ్స్, ఇండియన్ ఫ్యాషన్ బ్రాండ్స్ మొదలుకుని గ్రాసరీస్ఫుట్వేర్, లగేజ్, ఫర్నిషింగ్స్, స్టేషనరీ, మొబైల్ యాక్సెసరీస్, ఇంకా మరెన్నో 2 లక్షలకు పైగా వైవిధ్యభరిత ఉత్పత్తులు ఇక్కడఅందుబాటులో ఉన్నాయి. అంతేకాదు ఏడాది పొడుగునా ఇవి 70% ఆఫ్-డీల్స్ కి ఇవి వినియోగదారులకు లభించడం మరోవిశేషం. మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే- విశ్వనగరంలో అత్యంత వేగంగా విస్తరిస్తున్న శివారు ప్రాంతమైన పటాన్ చెరులో ఈ వాల్యూ జోన్ హైపర్ మార్ట్' నెలకొని ఉండటం ఔటర్ రింగ్ రోడ్డుకు, జాతీయ రహదారికి ఇది అతి సమీపంలోనుమరియు అమీర్ పేటకి, ఐటీ కారిడార్ కు కేవలం 20 నిమిషాల దూరంలోనూ అతిపెద్ద ఔట్లెట్ మాల్ అయిన 'వాల్యూ జోన్ హైపర్మార్ట్' వినియోగదారులకు అందుబాటులో ఉంది. ఇక్కడికి విచ్చేసే ప్రతీ కుటుంబం షాపింగ్ ను కొన్ని గంటలపాటు వినోదాత్మకఅనుభూతిగా ఆనందించేందుకు వీలైన ఏర్పాట్లు వాల్యూ ఉజోన్ హైపర్ మార్ట్' పెద్ద యెత్తున చేసింది. వాటిలో భాగంగా అతిగొప్పతగ్గింపు ధరలకు వినియోగదారులు తమ అభిరుచికి తగిన వస్తువులను కొనుగోలు చేయటంతో పాటు తమ రుచికి తగిన ఆహారపదార్థాలను ఆరగిస్తూ, వినోదాన్ని వీక్షిస్తూ కుటుంబసమేతంగా హాయిగా కాలం గడిపే వీలుంది సంస్థతో తమ అనుబంధం గురించి మాట్లాడిన నందమూరి బాలకృష్ణ వాల్యూ జోన్ హైపర్ మార్ద్ రీటైల్ వాణిజ్యవ్యవస్థలోనే ఒక వినూత్న విప్లవం. మన హైదరాబాద్ నగరానికే గర్వకారణం. ఇందులో విస్తృత శ్రేణికి చెందిన నాణ్యమైనఉత్పత్తుల్ని, లాభసాటి ధరలకు కొనుగోలు చేయటం గొప్ప షాపింగ్ అనుభవం. మీకు నచ్చిన, మీరు మెచ్చిన ప్రతీ వస్తువుకూకేరాఫ్ అడ్రస్ వాల్యూ జోన్ పహైపర్ మార్ట్అన్నారు. వాల్యూ జోన్ హైపర్ మార్ట్కి లభిస్తున్న విశేష స్పందన సంస్థ డైరక్టర్లలో అనూహ్యమైన ఉత్సాహాన్ని నింపింది. రీటైల్ ప్రపంచంలో బెట్లెట్ మాల్స్కి ప్రాముఖ్యం ఏర్పడిన ప్రస్తుత పరిస్థితుల్లో హైదరాబాద్లోనే మొట్టమొదటి అతిపెద్ద ఔట్ లెట్ మాల్ తమ 'వాల్యూ జోన్ హైపర్ మార్ట్' కావటం ఆనందదాయకమని, భవిష్యత్తులో





ఇది గొప్ప బెంచ్ మార్క్ కాగలదని ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. సురేశ్ నీర్ల, డైరెక్టర్ మాట్లాడుతూ రీటైల్ వ్యవస్థ చరిత్రలో వాల్యూ జోన్ సరికొత్త అధ్యాయం. వినూత్నమైన షాపింగ్ అనుభవాన్ని పొందగోరే వినియోగదారులకు ఇది ఆకర్షణీయ కేంద్రం. పివిఎస్ అభినవ్, డైరెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల వైవిధ్యభరితమైన అభిరుచులను, అవసరాలను దృష్టిలో ఉంచుకుని మా వాల్యూ జోన్ విస్తృత శ్రేణికి చెందిన సరిసాటిలేని ఉత్పత్తులను అన్ని వర్గాల, తరాల వినియోగదారులకూ అందుబాటులో ఉంచుతోంది. టి. రాకేశ్, డైరెక్టర్ మాట్లాడుతూ షాపింగ్ నీ ఓ అందమైన అనుభూతిగా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా ఇక్కడ మేము వినియోగదారుల అవసరాలకు మొట్టమొదటి ప్రాధాన్యాన్ని ఇస్తున్నాము. టి. కేశవ్ గుప్తా, డైరెక్టర్ మాట్లాడుతూ సువిశాలమైన స్థలంలో సుందరంగా రూపొందించిన ఇంటీరియర్స్ మా వాల్యూ జోన్ తాలూకు ప్రత్యేక ఆకర్షణ! ఇక్కడ ప్రతీ వస్తువూ అందంగా, ఆకట్టుకునేలా కనిపిస్తుంది. ఈ అద్భుత ప్రదర్శన వల్ల ఇది షాపింగ్ స్వర్గంగా అందరినీ అలరిస్తోంది. విలాసానికి విలాసం, విలువకు విలువ, వినోదానికి వినోదం కొనుగోలును వేడుకలా చేసే అందమైన త్రివేణీ సంగమం.

# గీతంను సందర్శించిన శ్రీఆద్య విద్యార్థులు







పటాన్ చెరు మేజర్ న్యూస్ ; హెదరాబాద్, మాతృశ్రీ నగర్లోని శ్రీఆద్య జూనియర్ కళాశాలకు చెందిన 160 మంది 12వ తరగతి ఎంపీసీ విద్యార్థులు, వారి అధ్యాపకులతో కలిసి శుక్రవారం గీతం హెదరాబాద్ ప్రాంగణాన్ని సందర్శించారు. గీతం నిర్వహిస్తున్న పలు కోర్సుల వివరాలతో పాటు అందులో నెలకొని ఉన్న మౌలిక సదుపాయాలు, అత్యాధునిక ల్యాబరేటరీలు, తరగతి గదులు, ప్రపంచ శ్రేణి గ్రంథాలయం, హాస్టళ్లు వంటి వాటిని విద్యార్థులు స్వయంగా పరిశీలించి, ఓ అవగాహనను ఏర్పరచుకున్నారు. శ్రీఆదర్య విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యశాల, అనుభవపూర్వక అభ్యాసాలను గీతం కోర్ ఇంజనీరింగ్ అధ్యాపకులు నిర్వహించారు. తమ అభిరుచికి తగ్గ ఉన్నత విద్యా కోర్సులను ఎంపిక చేసుకోవడానికి ఈ మార్గదర్శనం వారికి ఎంతో ఉపకరించింది. కేవలం విద్యకే పరిమితం కాకుండా సహ, అదనపు పాఠ్యాంశాల ద్వారా సంపూర్ణ పరిణితి సాధించడం ఎలాగో వారు గ్రహించారు. నాణ్యమైన విద్య, పరిశోధన, కార్యనిర్వాహక శిక్షణలో పేరొందిన గీతం, తమ ప్రాంగణాన్ని సందర్శించిన విద్యార్థులకు మరుపురాని అనుభూతిని మిగిల్చింది. సామాజిక బాధ్యతలో భాగంగా, ఇంటర్మీడియెట్ విద్యార్థులు, వారి అధ్యాపకులకు కార్యశాలలు, అధ్యాపక వికాస కార్యక్రమాలను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తోంది. వివిధ అంశాలపై వారి నెపుణ్యాలను, పరిజ్ఞానాన్ని మెరుగుపరచడానికి ఉపకరించేలా వీటిని రూపొందించారు.

# ఒకరి ఆలోచన ముగ్గురి తోడ్పాటు

## కలగలసి అనంతగిరి "గిరి" ప్రదక్షిణ



అనంతగిరి గిరి ప్రదిక్షణ చేస్తున్న దృశ్యం(ఫైల్).

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(డిసెంబర్15)ః ఒక ఐడియా ప్రపంచాన్నే మార్చి వేస్తుంది అన్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు సదానంద్ రెడ్డి కి వచ్చిన ఓ ఆలోచనే అనంతగిరి "గిరి ప్రదక్షిణ". వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతగిరిలోని శ్రీ అనంత పద్మనాభ దేవాలయ ప్రాముఖ్యత, విశిష్టతను పరిరక్షించాలని సదుద్దేశంతో హిందు ఆధ్యాత్మికవాదులతో కలిసి గిరి ప్రదక్షిణ కార్యక్రమం చేపడితే బాగుంటుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు టి.సధానంద రెడ్డి,ఉపాధ్యాయుడు అంజిరెడ్డి, పాత్రికేయ మిత్రులు అమ్రాది నర్సింహులు, శ్రీనివాస్ ల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమం బాగుంటుందని ఓ నిర్ణయానికి వచ్చిన ఈ నలుగురు అనంతగిరి గిరి ప్రదక్షిణ కు 2019లో శ్రీకారం చుట్టారు. 2020లో కరోనా రావడంతో గిరి ప్రదక్షిణ కార్యక్రమం చేపట్టలేకపోయారు. తదనంతరం 202వ సంవత్సరంలో రెండోసారి, 2022వ సంవత్సరంలో మూడోసారి, తాజాగా 2023వ సంవత్సరం డిసెంబర్ 7వ తేదీన నాలుగోసారి నిర్వహించారు. ప్రతి సంవత్సరం అనంతగిరి శ్రీ అనంత పద్మనాభ



గిరి ప్రదిక్షణకు రూపకల్పన చేసింది వీరే..


స్వామి కార్తిక మాస జాతర ముగింపు రోజున అనంతగిరి గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు.

**★25 కిలోమీటర్ల పాదయాత్ర.....**

అనంతగిరి గిరి ప్రదక్షిణ సుమారు కిలోమీటర్ల మేర పాదయాత్ర ఉంటుంది. వికారాబాద్ పట్టణం, రాజీవ్ నగర్ కాలనీ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అక్కడి నుండి మేకల గండి శుభం ఫంక్షన్ హాల్‌కు

**● విజయవంతంగా కొనసాగుతున్న అనంతగిరి గిరి ప్రదక్షిణ**

చేరుకుంటారు. మళ్లీ అక్కడి నుండి గోధుమగుడా,జైదుపల్లి ,కెరెల్లి గ్రామానికి చేరుకుంటారు.కెరెల్లి గ్రామం నుంచి శ్రీ రామలింగేశ్వర దేవాలయం వద్దకు పాదయాత్ర చేరుకుంటుంది. బుగ్గలోని ప్రసిద్ధ రామలింగేశ్వరం దర్శించుకుని అనంతగిరిపల్లి నుంచి రిక్షా కాలనీ మీదుగా బండ బావి ఆలయానికి చేరుకుంటారు. అక్కడినుండి శ్రీ అనంత పద్మనాభ స్వామి పుష్కరిణికి చేరుకొని






గిరి ప్రదక్షిణ రూట్ మ్యాప్.

అనంత పద్మనాభ స్వామిని దర్శించుకుంటారు. ఇలా సుమారు 25 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని పూర్తి చేస్తారు.

**★గిరి ప్రదక్షిణలో పాలుపంచుకుంటున్న ప్రముఖులు.....**

ఎంతో విశిష్టత కలిగిన గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేస్తున్నారు. ముఖ్యంగా నవాబుపేట మండల కేంద్రము గల మాణిక్ ప్రభు సంస్థాన పీఠాధిపతి బాల మార్తాండ మహారాజ్ , వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, వికారాబాద్, చేవెళ్ల ఎమ్మెల్యేలు, వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్, బిజెపి జిల్లా అధ్యక్షుడు టి. సదానందరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ టి. శ్రీదేవి, బిజెపి పార్టీ



గిరి ప్రదిక్షణలో పాల్గొన్న మహిళ భక్తులు(ఫైల్).

నాయకులు, హిందూ జనశక్తి వ్యవస్థాపన జాతీయ అధ్యక్షుడు లలిత్ కుమార్, నాయకులు, విహెచ్‌పి నాయకురాలు వాణి సక్కుబాయి, చిలుకూరు బాలాజీ దేవాలయ పూజారి సురేష్, హిందుత్వవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని అనంతగిరి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని చేస్తున్నారు. గీతా వాహిని, సత్యసాయి సేవా సమితి, ఆధ్యాత్మిక సేవా మండలి, అష్టలక్ష్మి దేవాలయ సేవా మండలి ఆధ్యాత్మిక మండలి సభ్యులు కూడా గిరి ప్రదక్షిణలో పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. చేవెళ్ల పార్లమెంట్ మాజీ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మొబైల్ టాయిలెట్లను సమకూరుస్తున్నారు.

**★అనంతగిరి దేవాలయ పరిరక్షణే ముఖ్య ఉద్దేశంఃబీజెపీ జిల్లా అధ్యక్షుడు టి.సధానందరెడ్డి**

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతగిరి లోగల ప్రముఖ శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయ పరిరక్షణే తమ ముఖ్య ఉద్దేశమని భారతీయ జనతా పార్టీ



గిరి ప్రదిక్షణ బృందం(ఫైల్).

వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు టి. సదానంద రెడ్డి తెలిపారు. అటవీ శాఖ రెవెన్యూ శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖల అధికారుల నుండి ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, అదేవిధంగా ఆలయ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని అనంతగిరి గిరి ప్రదక్షిణ కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. అనంతగిరి దేవాలయం గురించి విష్ణుపురాణం, మార్కండేయ పురాణంలలో ప్రస్తావన ఉందన్నారు. ప్రభుత్వ శాఖలు ఏర్పడక ముందే దేవాలయం నిర్మించబడిందన్నారు. శ్రీశైలంలో మాదిరిగా అనంతగిరిలో శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం ఉన్న ప్రాంతంలో 30 నుంచి 40 ఎకరాల భూమిని ఆలయానికి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**● సర్పంచ్ అనురాధ బాల్ రెడ్డి ● ఎంపీటీసీ పద్మ రఘు గౌడ్**

**● ఇప్పాయిపల్లిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం**



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న స్థానిక నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15)ః రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అనురాధ బాల్ రెడ్డి, ఎంపిటిసి పద్మ రఘు గౌడ్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం అమ్ముకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పినమోని చంద్రయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, స్కూల్ చైర్మన్ నర్సింలు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రామయ్య, సంఘం అధ్యక్షులు జంగం మల్లయ్య, స్థానికులు బాలకృష్ణయ్య, చిన్నయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, చంద్రయ్య, మల్లయ్య, మొగులయ్య, పోశయ్య, శంకర్, నర్సింలు, రైతులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా సాగేలా...

## అఖిల పక్షం నాయకులతో జిల్లా అడిషనల్ కలెక్టర్ సమావేశం



రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 15): రాబోయే ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్నీ రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ కోరారు. శుక్రవారం కొడంగల్ తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, షెడ్యూల్‌ను అనుసరించి రాబోయే ఎన్నికల నేపథ్యంలో నోటిఫికేషన్ వెలువడుతుందని అన్నీ రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల ప్రవర్తనా నియామవళిని పాటించాలనితెలిపారు. సమావేశంలో కొడంగల్ తహసీల్దార్ బి.విజయ్‌కుమార్, బొంరాస్‌పేట్ తహసీల్దార్ వెంకటేశ్, డిప్యూటి తహసీల్దార్‌లు సురేశ్‌కుమార్, శివకుమార్‌గుప్త, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కృష్ణంరాజు, ఎస్సీ.గుల్షన్, రమేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విక్ సిత్ భారత్ సంకల్ప్ యాత్ర ను విజయవంతం చేయాలి.

## కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ డైరెక్టర్ పౌసుమి బసు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ డైరెక్టర్ పౌసుమి బసు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు గ్రాస్ రూట్ లెవెల్ చేరుకోవాలన్నదే విక్ సిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రధాన ఉద్దేశం అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా అధికారులతో విక్సిత్ భారత్ సంకల్ప్ యాత్ర పై పౌసుమి బసు జిల్లా కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ పథకాలైన ఆయుష్మాన్ భారత్– పి ఎం జె ఏ వై, పీఎం గరీబ్ కళ్యాణ్ అన్నా యోజన, దీన్ దయాల్ అంత్యోదయ యోజన, పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, పీఎం విశ్వకర్మ, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి) పీఎం పోషన్ అభియాన్,








హర్ ఘర్ జల్ – జల్ జీవన్ మిషన్, సర్వే ఆఫ్ విలేజెస్ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూవైస్డ్ టెక్నాలజీ ఇన్ విలేజెస్ ఏరియాస్ ( స్వామిత్వా ), జన్ దన్ యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పి యం ప్రణామం నానో ఫెర్టిలైజర్ పథకాలకు సంబంధించి గ్రామీణ ప్రాంతాల ప్రజలందరికీ అవగాహన కల్పించడంతోపాటు ఎవరైనా అర్హులు ఉన్నట్లయితే వారు నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. విక్సిత్ భారత్ సంకల్ప్ యాత్ర (కేంద్ర ప్రభుత్వ పథకాల)ప్రచార రథాలను ఈనెల 16న సాయంత్రం నాలుగు గంటలకుభారత ప్రధాని నరేంద్ర మోడి వర్చువల్ గా ప్రారంభిస్తారని తెలిపారు. జిల్లాకు 10 (ఐఇసి వ్యాన్) ప్రచార రథాలు కేటాయించారని, అట్టి వాహనాలలో ప్రైమ్ మినిస్టర్ మెసేజ్ ఆడియో వీడియోతో ఉంటుందన్నారు. ఈనెల 16 నుండి వచ్చే నెల( జనవరి) 25 వరకు ప్రతిరోజు ఒక్కో వాహనం రెండు గ్రామపంచాయతీలకు వెళ్తుందన్నారు. అందుకు రూట్ మ్యాప్,యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుని వెళ్లాలన్నారు. ప్రజలు ఇట్టి క్యాంపులకు హాజరయ్యేలా చూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వ 17 పథకాల గురించి అవగాహన కల్పించాలని, ఆయా పథకాలలో ఏ విధంగా లబ్ది పొందుతున్నారు, ఏ విధమైన లాభం జరుగుతుందన్నదన్నది లబ్ధిదారుల వ్యక్తిగత అనుభవాలను అందరితో పంచుకునేలా చూడాలన్నారు. ముందస్తు సమాచారం ఇచ్చి, కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు.

సంకల్ప్ యాత్ర విజయవంతానికి అందరూ సహకరించాలని కోరారు. ఐటీ ప్లాట్ ఫామ్ లలో

ప్రి – ఈవెంట్ సమాచారాన్ని అప్లోడ్ చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ విక్సిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాకు 10 మొబైల్ వ్యాన్స్ వచ్చాయని, షెడ్యూల్ మేరకు ప్రతి వాహనం ప్రతిరోజు రెండు గ్రామపంచాయతీలను కవర్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామస్థాయిలో ఒకరోజు ముందుగా టామ్ టామ్ చేసి ప్రజలకు తెలియజేయాలని, అదేవిధంగా ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయా పథకాలకు సంబంధించిన సంబంధిత శాఖల అధికారులు ముందస్తు ప్రణాళికతో తమ బాధ్యతలను నిర్వహించాలన్నారు. రిపోర్ట్స్ అన్ని ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, డిఆర్ఓ నగేష్, ఎల్ డి ఎం గోపాల్ రెడ్డి, డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ గాయత్రీ దేవి, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, డీఎస్ఓ వనజాత, డిపిఓ సురేష్ మోహన్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఇఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ జెడి నరసింహారావు, ఉద్యాన శాఖ డిడి వెంకటేశ్వర్లు, పశుసంవర్ధక, ఫిషరీస్, డి డబ్ల్యు ఓ, బిసి, ఎస్సీ, కార్పొరేషన్ తదితర శాఖల జిల్లా అధికారులు, డివిజినల్ పంచాయతీ అధికారులు ఎంపీఓ లు , తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలి

**పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్**



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ :మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలిపి ఉద్యోగ నోటిఫికేషన్ లను విడుదల చేయాలని పెద్ద శంకరంపేట మండలం బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్ పేర్కొన్నారు.. గురువారం పేటలోని బిజెపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. మెదక్ జిల్లాను రాజన్న సిరిసిల్ల జోన్లో కలపడం వల్ల విద్యార్థులు నిరుద్యోగులు ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.. ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జోన్ లో కొనసాగుతున్న మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలని డిమాండ్ చేశారు... నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలుపుతూ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు.. గత ప్రభుత్వం ఉద్యోగులను ఇబ్బంది పెట్టే విధంగా తీసుకొచ్చిన 317 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ.. బుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం




మర్కుక్ మేజర్ న్యూస్ : అదికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మర్కుక్ ఎస్సీ ఫంక్షన్ హాల్ లో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా చేపట్టాలన్నారు. వివిధ శాఖల ఆధికారులు వారి,వారి నివేధికలను సభ ముందు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,మర్కుక్ ఎంపీడీవో ప్రవీణ్,తహశీల్దారు చంద్రశేఖర్ రావు,ఏవో నాగేందర్ రెడ్డి,ఎంపీవో రాజలింగం,కో ఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహెర ,ఎంపిటీసిల పోరం మండలాద్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్,ఎంపీటీసిలు గోలి నరేందర్, లక్ష్మీనర్సమ్మ,తుమ్మ ధనలక్ష్మి,సర్పంచులు ప్రవీణ్, నర్సింలు, భాస్కర్, ఆశోక్,బాగ్య,గాయత్రి,ఏంఈవో ఉదయ భాస్కర్ రెడ్డి,వివిధ శాఖల ఏఈలు తిర్మల్ రెడ్డి,సుదీర్,స్వాతి, పాషా,డా,,దీపా,పశువైద్యాధికారి రమేశ్,ఐకెపి ఎపిఎం కిరణ్,ఐసిడిఎస్ సూపర్ వేజర్ దుబేరరాణి,,ఉపాదిహామీ ఈసీ రాజు,అటవీ శాఖ సిబ్బంది జ్యోతి,ఎంపిడివో కార్యాలయ సిబ్బంది ప్రభాకర్, నర్సింలు,ఆర్టీసి మార్కెటింగ్ శాఖ అధికారి స్వాతి, జగన్,తదితరులున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

మర్కుక్ మేజర్ న్యూస్ : మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన నీల ఎల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందింది. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట గ్రామస్థులు నీల నర్సింలు, నీల కిష్టయ్య ,నీల కనకయ్య ,మహేష్, తదితరులున్నారు.



# మంత్రికి నాయకుల శుభాకాంక్షలు

మునిపల్లి, మేజర్ న్యూస్; తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ ను గురువారం హైదరాబాద్లోని తెలంగాణ సచివాలయంలో గల మంత్రి ఛాంబర్లో మునపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిఎసిఎస్ డైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీలు వెంకట్రాములు, మనోహర్లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన పిఏసీఎస్ డైరెక్టర్లు వెంకట్రాములు,మనోహర్ ఇతర కాంగ్రేస్ నాయకులు



# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

## మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తుందని పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన చిన్న శంకరంపేట కు చెందిన డప్పు నర్సింలు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు. మృతునికి పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన రూ.2,00,000/- ఇన్సురెన్స్ చెక్కును మృతుడి భార్య శోభకు కు శుక్రవారం పద్మా దేవేందర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నరసింహులు మృతి చెందడం బాధాకరమని, చనిపోయిన కార్యకర్త కుటుంబానికి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు కొండత భరోసా నిస్తుందని అన్నారు. పార్టీ కార్యకర్త చనిపోతే రెండు లక్షల రూపాయల బీమా అందిస్తున్న ఏకైక పార్టీ దేశంలో బిఆర్ఎస్ ఒక్కటే అన్నారు.ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో శంకరంపేట ఆర్ మండల పార్టీ అధ్యక్షులు రాజు, శంకరంపేట్ పట్టణ పార్టీ అధ్యక్షులు హేమ. చంద్రం, వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ యాదగిరి, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి లక్ష్మణ్,దయానంద్ యాదవ్ నాయకులు కుమార్ గౌడ్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ ప్రభాకర్, స్వామి,శ్రీనివాస్ నరేష్ వెంకటేశం లక్ష్మణ్, చిలక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభ దేశానికి ఆదర్శం



మర్కుక్ మేజర్ న్యూస్ : విద్యార్థుల నైపుణ్యమును వెలుగదీసేందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని పాఠశాల డైరక్టర్లు విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం రంగోత్సవ్ కార్యక్రమం ని గజ్వేల్ లోని జి.డి.ఆర్ పాఠశాలలో నిర్వహించిన ఆర్ట్ కాంపిటీషన్ లో గల కలరింగ్, హ్యాండ్ రైటింగ్, కార్టూన్ మేకింగ్, టాటూ మేకింగ్, గ్రీటింగ్ కార్డు మేకింగ్, స్కెచ్ఇంగ్, ఫోటోగ్రఫి విభాగాలలో 400 ల మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనగా అందులో 66 మంది విద్యార్థులు వివిధ విభాగాలలో బహుమతులను గెలుచుకుని వారు అంతర్జాతీయ ఆర్ట్ కాంపిటీషన్ కి అర్హత సాధించారన్నారు. వారిని పాఠశాల విద్యార్థుల ప్రతిభ ను పురస్కరించుకొని విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగాలన్నదే ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# సర్పంచులు చరిత్రలో నిలుస్తారు

- అడవి పందులు కోతుల బెడద నుంచి కాపాడాలి
- చివరి మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సర్పంచులు
- సమావేశానికి హాజరైన సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు
- చివరి సమావేశం సందర్భంగా గ్రూప్ ఫోటో దిగిన సభ్యులు





సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్:గత సర్పంచులతో పోలిస్తే ఈ టైం లో పనిచేసిన సర్పంచ్లు చరిత్రలో నిలిచిపోతారని, అత్యంత ప్రాణాంతకమైన కరోనా వ్యాధి నుంచి ప్రజలను కాపాడుకోగలిగిన ఘనత సర్పంచులకే దక్కిందని సిద్దిపేట రూరల్ ఎంపీపీ గన్నమనేని శ్రీదేవి చందర్ రావు అన్నారు. శుక్రవారం ఆమె అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి సిద్దిపేట నియోజకవర్గం అభివృద్ధిలో రోల్ మోడల్గా నిలిస్తే సిద్దిపేట రూరల్ మండలం ఆదర్శంగా నిలిచిందన్నారు. మరో నెల రోజుల తర్వాత సర్పంచ్ల పదవీకాలం పూర్తవుతుందన్నారు.ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రామాలలోనీ ప్రజలకు సేవలు అందించిన సర్పంచులు ఎంపీటీసీలు అదృష్టవంతులని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. వివిధ శాఖల అధికారులు మూడు నెలలుగా గ్రామాలలో జరిగిన అభివృద్ధి మంజూరైన పనులు విడుదలైన నిధుల గురించి నివేదించారు. పలు గ్రామాలలోని సమస్యల పరిష్కారం కోసం సర్పంచ్ ఎంపీటీసీలు పరిష్కరించాలని కోరారు. ఆయిల్ ఫామ్ పంట సాగు చేసిన రైతులకు రైతులకు డ్రిప్పు స్ప్రింక్లర్ త్వరగా అందించాలని కోరారు. అటవీ శాఖ పరిధిలో ఉపాధి హామీ పనులు చేసినప్పుడు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని అటవీశాఖ అధికారి కోరారు. గ్రామాలలో అడవి పందులు కోతులు పంటలకు నష్టం చేయడంతో పాటు మనుషులపై దాడులు చేస్తున్నాయని వాటి నుండి రక్షణ కల్పించాలని తోరణాల గ్రామ సర్పంచ్ దేవయ్య కోరారు. మండలంలోని అన్ని గ్రామాలకు బస్సులు ఏర్పాటు చేయాలని ప్రజా ప్రజా ప్రతినిధులు కోరారు. బస్సుల కొరత ఉన్నందునే అన్ని గ్రామాలకు బస్సులు నడపలేకపోతున్నామని ఆర్టీసీ అధికారి బాలకిషన్ వివరించారు. అభయాసం డబ్బులు లబ్ధిదారుల అందడం లేదని అందుకు తగిన చర్యలు చేపట్టాలని సభ్యులు కోరారు. మహిళా సంఘాల ద్వారా స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకుంటామని రుణం పొంది యూనిట్ ఏర్పాటు చేయకుండానే అప్పుల పాలో అవుతున్నారని అలా జరగకుండా చూసుకోవాలని సర్పంచులు కోరారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్ కార్డు పొంది మూడు సంవత్సరాలు వరుసగా పనిచేయని వారిని బ్లాక్లిస్టులో పెట్టి జాబ్ కార్డు రద్దు చేయడం జరుగుతుందని ఇన్చార్జి ఎపిఓ శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని గ్రామాలలో సుమారు 100% పన్నులు వసూలు చేసినట్లు హరిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఉపాధ్యక్షులు షేర్ పల్లి యాదగిరి మాట్లాడుతూ సిద్దిపేట రూరల్ మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు స్నేహపూర్వకంగా కలిసిమెలిసి ఉంటూ గ్రామాలను అభివృద్ధి చేసిన గొప్ప నాయకులని కొనియాడారు



మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో మరోసారి కూడా సర్పంచ్ బాధ్యతలు చేపట్టాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. సర్పంచ్కు ఉన్న ఖ్యాతిని ఎవరు తగ్గించలేరని సర్పంచులు పదవి ముగుస్తుంది. తప్ప బాధ్యతలు మాత్రం యధావిధిగా ఉంటాయన్నారు. లీడర్ ఎప్పుడు గ్రామానికి రుణపడి ఉంటారని ప్రజలకు వెన్నంటే ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు వారి అభిప్రాయాలను వెల్లడించారు. ఎంపీడీవో కుమారస్వామి, తహసిల్దార్ సలీం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కాలేజ్ ఎదురుగా ఉన్న వైన్ షాప్‌ను తీసివేయాలి

## – ఏబీవీపీ జిల్లా కన్వీనర్ వివేక్ వర్ధన్



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: సిద్దిపేట పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎదురుగా ఉన్న వైన్స్ షాప్ ను వెంటనే అక్కడి నుండి తోలగించి, వేరే చోట ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ వివేక్ వర్ధన్ అన్నారు. శుక్రవారం వైన్ షాప్ ను తరలించాలని కోరుతూ ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎదుట మద్యం షాప్ ఉండడం కారణంగా విద్యార్థులు ఇబ్బంది గురవుతున్నారని, వచ్చి వెళ్లే దారిలో ఖాళీ సీసాలు డిస్పోజల్ గ్లాసులు, తాగిన మత్తులో చేసే ఇబ్బందికరమైన పనుల కారణంగా విద్యార్థి విద్యార్తినిలు కు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పవన్, పర్శరాం, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలి



**-కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలి**

**-బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనిత్యం కాలనీల పరిశుభ్రతకు పని చేసే పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని తద్వారా కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించార. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్ వార్డ్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు వారి ఆరోగ్యాలు కాపాడుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మాస్కులు, శానిటైజర్స్, సబ్బులు, కోకొనట్ ఆయిల్ తదితర సామాగ్రితో కూడిన కిట్లను శుక్రవారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ విధి నిర్వహణలోఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, పవన్‌రెడ్డి, ఎస్‌ఎఫ్‌ఎలు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి

## ఎమ్మెల్యే కేపీ. వివేకానంద







కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకంతో వమ్ము చేయకుండా నియోజకవర్గ అభివృాఎద్ధికి మరింత కృాఎషి చేస్తానని, ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘం సభ్యులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కేపీ వివేకానందని కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల ఆశీర్వాదాలు, సంపూర్ణ మద్దతుతో ఇంతటి అఖండ విజయం లభించిందన్నారు. రానున్న ఐదేళ్లలో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృాఎద్ధి చేసి రాష్ట్రంలోనే కుత్బుల్లాపూర్ ను ప్రత్యేక అభివృాఎద్ధి చెందిన నియోజకవర్గంగా ప్రథమ స్థానంలో నిలువుతామన్నారు.

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలిపిన చిట్టాల సత్తిబాబు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ముచ్చటగా మూడోసారి కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా మాధవరం కృాఎష్ణారావు గెలుపొందిన సందర్భంగా శుక్రవారం కెపిహెచ్బి డివిజన్ టిఆర్ఎస్ పార్టీ బిజినెస్ సెల్ అధ్యక్షుడు చిట్టాల సత్యబాబు, జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిట్టాల సత్తిబాబు మాట్లాడుతూ కూకట్ పల్లి అభివృాఎద్ధి ప్రదాత, పేద ప్రజల ఉన్నతి కోసం అనునిత్యం శ్రమించే మాధవరం కృాఎష్ణారావు కూకట్ పల్లి నియోజకవర్గంలో తనకు తిరుగులేదని మరోసారి నిరూపించి మూడోసారి కూడా ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఆయన ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు ఎంతో సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## రాడిసన్ హెూటల్‌లో మిల్లెట్ క్రిస్మస్ చెట్టు ఆవిష్కరణ



గచ్చిబౌలి, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరం 2023 సందర్భంగా పూర్తిగా మిల్లెట్‌తో రూపొందించిన ప్రత్యేకమైన పోషకాహార స్ఫూర్తితో క్రిస్మస్ చెట్టును రాడిసన్ హైదరాబాద్ ఆవిష్కరించింది. ఈ సీజన్ లైవ్ కరోల్, మెలోడీస్ గానంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి, కలకాలం శ్రావ్యంగా నింపాయి. ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో మిల్లెట్ల ప్రపంచ ప్రాముఖ్యతను గుర్తించడంలో మా అంకితభావానికి అనుగుణంగా, రాడిసన్ హైదరాబాద్ గ్లూటెన్-రహిత, అధిక పోషకాలు కలిగిన మిల్లెట్ గింజల నుండి ప్రత్యేకంగా రూపొందించిన అసాధారణమైన క్రిస్మస్ చెట్టును అందజేస్తుంది. హాలిడే సీజన్ స్ఫూర్తిని ఆలింగనం చేసుకుంటూ, రాడిసన్ హైదరాబాద్ యొక్క మిల్లెట్ క్రిస్మస్ ట్రీ కేవలం కళాత్మక అద్భుతం కాదు, ఆరోగ్యం మరియు స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో మా విలువలకు ఇది నిదర్శనం. అద్భుతమైన మరియు తినదగిన మిల్లెట్స్ తో అలంకరించబడి, మా ప్రతిభావంతులైన బృాఎందంచే చక్కగా చేతితో తయారు చేయబడింది.

## నానీల సుగంధాన్ని మోసుకొచ్చిన 'ఆది' కవిత్వం!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః నానీల సుగంధాన్ని తాజాగా మోసుకొచ్చాడు డా.గిన్నారపు ఆదినారాయణ.తొలి కవితా సంకలనం ఇది.సుమారు 100పేజీల్లో పేజీకి మూడు చొప్పున నానీలు ఉన్నా 50కి పైగా గుర్తుంచుకునేనానీలు ఈపుస్తకంలో ఉన్నాయి.కరోనా,రైతు, ఉపాధ్యయవృత్తి, మానవసంబంధాలు ,కుటుంబజీవనం పైనే కాక కవిత్వంపై కూడా కవిత్వం ఉండటం విశేషం.కవిత్వం / గోడగడిమారం/అది నిద్రపోదు/నన్ను నిద్రపోనివ్వదు (పే27), సాహిత్యం/ప్రతిబింబిం/మన ముఖాన్ని/మనకే అద్దంలో చూపిస్తుంది(పే28),ఆనీడ /నా వెంటే వస్తుంది/నాప్రతిభను తొక్కేసే/కుల రక్కసి(పే43),అందరి చేతుల్లో / సెల్‌ఫోన్‌లు/పెద్ద బాలశిక్ష/వెలుగుతే బావుండు(పే59),చీకటి /అందర్ని నిద్రపుచ్చుతుంది/కవిత్వం /చీకటిని మేల్కొల్పుతుంది(పే80),ప్రతి నాన్న/ పిల్లలకు తండ్రే కాదు/ తెరిచుంచినగ్రంథాలయం!(పే111)..సహృదయత,మానవీయత ఆదినారాయణ కవిత్వంలో తొణికిసలాడుతుంది.యూనివర్సిటీ కాలేజీఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాల,సికింద్రాబాద్(ఓయూ)లో తెలుగు అధ్యాయపకునిగా ఆదినారాయణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.వెంకట్రావుపల్లి,(జయశంకర్ భూపాలపల్లి జిల్లా )కవి స్వగ్రామం.ఇనాక్ ఆదిఆంధ్రుడు కావ్యంపై ఎంఫిల్, దళిత సాహిత్యంలో ఆత్మకథలు అంశంపై పీహెచ్‌డీ చేసారు ఈ కవి.

## ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం

### మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజల ఆరోగ్యాన్ని దృాఎష్టిలో పెట్టుకొని వారి కోసమే ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాజీవ్ గాంధీ నగర్ యువకులు, సభ్యులు ఆగం పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఈనెల 17న రాజీవ్ గాంధీ నగర్ లో వాసవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అండ్ రేహాబిలేషన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఫ్రీ మెడికల్ క్యాంప్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరు కావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్యాంప్ ఆర్గనైజర్ డా.జల్లురి పవన్ కుమార్ ఎంబీబీఎస్, ఎన్ఎంసి బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్, యువ నాయకులు ప్రవీణ్, సాయి, రాజు, తేజ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ పరిధి బహదూర్ పల్లిలోని మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం బహదూర్ పల్లీ నివాసులు ఎల్లుగారి యాదయ్య కుమార్తె వివాహ వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్ మేకల వెంకటేష్, కౌన్సిలర్లు ఎల్లుగారి సత్యనారాయణ, భారత్ కుమార్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, మునిసిపల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, నాయకులు శ్రావణ్, శ్రీనివాస్, జనార్ధన్, మల్లేష్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా 60 స్టోర్లతో భారతదేశపు అతిపెద్ద ఆపిల్ ప్రీమియం రి సెల్లర్ గా అవతరించిన ఆప్ట్రానిక్స్





సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశవు స్థానిక యాపిల్ నిపుణుడు, మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న భాగస్వామి ఆప్ట్రానిక్స్. భారతదేశంలోని ఈ మోనో బ్రాండ్ భాగస్వామి , 60 స్టోర్లతో భారతదేశవు అతిపెద్ద యాపిల్ భాగస్వామిగా అవతరించింది. ఆర్థిక సంవత్సరం 2024 చివరి నాటికి దాని స్టోర్ల సంఖ్యని 100కి చేర్చాలనే లక్ష్యంతో తమ కార్యకలాపాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 2011లో బేగంపేట్లో ఒకే స్టోర్తో ప్రారంభమైన ఆప్ట్రానిక్స్, ఆపిల్ భాగస్వామిగా దేశవ్యాప్తంగా ఎదుగుతోంది, ప్రస్తుతం 20 నగరాల్లో 60 రిటైల్ స్టోర్లు మరియు 16 సర్వీస్ సెంటర్లు సంస్థకు ఉన్నాయి. దేశవ్యాప్తంగా 600 మంది ఉద్యోగులతో, ఆపిల్ యొక్క సాంకేతికతను అందరికీ అందుబాటులోకి తీసుకురావటానికి ఆప్ట్రానిక్స్ కట్టుబడి ఉంది. ఆపిల్ యొక్క విజన్ 2030కి అనుగుణంగా పర్యావరణం పట్ల బాధ్యత వహించే మొదటి ఆపిల్ ప్రీమియం భాగస్వామిగా కూడా ఆప్ట్రానిక్స్ నిలిచింది. దీనితో పాటుగా ఇ-వ్యర్థాలను బాధ్యతాయుతంగా పారవేయడంపై అవగాహన కల్పించడంలో ముందంజలో ఉంది. తమ మొదటి ఆపిల్ ప్రీమియం పార్టనర్ స్టోర్తో, వారు తమ ఇ-వ్యర్థాలను పారవేసేందుకు వినియోగదారులను ప్రోత్సహిస్తూ చెన్నైలో ఇ-వేస్ట్ టవర్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం పర్యావరణ సుస్థిరత పట్ల బ్రాండ్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఆప్ట్రానిక్స్ ఇటీవల కార్పోరేట్ ఆపిల్ వ్యాపార పరిష్కారాలలోకి ప్రవేశించింది. మీరు స్టార్టప్ లేదా పెద్ద సంస్థ అయినా, ఆప్ట్రానిక్స్ ఆపిల్ ఉత్పత్తుల విక్రయాల విచారణల కోసం, ఆప్ట్రానిక్స్ వెబ్సైట్ను సందర్శించండి. తమ 60 వ స్టోర్ మైలురాయిని జరువుకోవడంలో భాగంగా, ఆప్ట్రానిక్స్ ప్రత్యేకమైన సోషల్ మీడియా పోటీని నిర్వహిస్తోంది. లీడర్బోర్డ్లో అగ్రస్థానంలో ఉన్న పార్టిసిపెంట్ సరికొత్త ఐ ఫోన్ 15 ప్రో ని మరియు రూ. 20,500 విలువైన బహుమతి వోచర్ల యొక్క గొప్ప బహుమతి ప్యాక్ను గెలుచుకుంటారు. లీడర్బోర్డ్లో 2వ మరియు 3వ స్థానాల్లో ఉన్నవారు గిఫ్ట్ వోచర్లతో పాటు వరుసగా ఆపిల్ వాచ్ సిరీస్ 8 మరియు ఎయిర్ పాడ్స్ ప్రోని గెలుచుకుంటారు. ఈ పోటీ డిసెంబర్ 14న ప్రారంభమై డిసెంబర్ 17న ముగుస్తుంది. మరింత తెలుసుకోవడానికి వారి ఇన్స్టాగ్రామ్ ఖాతాను చూడవచ్చు .సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సుతిందర్ సింగ్ మరియు సీఈఓ మేఘ సింగ్ ఓ ప్రకటన లో తెలిపారు

# ఏ డబ్ల్యు ఎస్ సహాయంతో పునర్నిర్మించిన తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ ప్రారంభం

## - వర్షపు నీటిని వ్యవసాయానికి ఉపయోగించేందుకు 50 ఫామ్ పాండ్ల అభివృద్ధికి యోచన







హైదరాబాద్, మేజర్ న్యూస్ : అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏ డబ్ల్యు ఎస్) ఇన్కమ్యూనిటీస్ ప్రోగ్రామ్లో భాగంగా రంగారెడ్డి జిల్లా షాబాద్లోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ (టీ ఎస్ ఎం ఎస్) పునరుద్ధరణ, సుందరీకరణ పనులు పూర్తి చేశారు. ఈ భవనాన్ని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ అదనపు డైరెక్టర్ రమణ కుమార్, రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి పీ సుశీంద్రరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీఎల్ అనురాధ, ఏ డబ్ల్యు ఎస్ డేటా సెంటర్ ప్లానింగ్ అండ్ డెలివరీ వైఎస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్ సమక్షంలో గురువారం ప్రారంభించారు. ఈ పాఠశాల పునర్నిర్మాణంలో విద్యుత్, ప్లంబింగ్ ఇతర పనులు ఉన్నాయి. పిల్లల కోసం పాఠశాల గోడలపై రంగులతో వేసిన చిత్రాలు ఆకర్షణీయంగా ఉన్నాయి. లైబ్రరీతో పాటు తరగతి గదులలో కొత్త ఫర్నిచర్ కూడా ఉంది. తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్లో 20 గ్రామాల నుంచి సుమారు 800 మంది విద్యార్థులు షాబాద్లోని ఈ స్కూల్లో విద్యను అభ్యసిస్తున్నారు. ఈ రెసిడెన్షియల్ స్కూల్లోనే ఉంటున్నారు. ఈ సంవత్సరం ప్రారంభంలో ఏ డబ్ల్యు ఎస్ థింక్ బిగ్ స్పేసెస్ ప్రోగ్రామ్ ప్రారంభించినప్పటి నుంచి విద్యార్థులు సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, ఆర్ట్స్, మ్యాథమెటిక్స్ (ఎస్ టీ ఈ ఏ ఎం) విభాగాలపై ఆసక్తిని పెంపొందించేలా చేయడంపై దృష్టి సారించింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా జిల్లా విద్యాశాఖాధికారి పీ సుశీంద్రరావు మాట్లాడుతూ పాఠశాల మౌలిక సదుపాయాలు మెరుగుపరచడానికి అమెజాన్ వెబ్ సర్వీసెస్ వంటి సంస్థలు నిబద్ధతను అభినందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులు, తల్లిదండ్రులలో విద్యపై విశ్వాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. సైన్స్, టెక్నాలజీ, కళలు, గణిత శాస్త్రాలలో విద్యార్థులలో ఆసక్తి, ఉత్సుకతను రేకెత్తిస్తాయని చెప్పారు. ఏ డబ్ల్యు ఎస్ థింక్ బిగ్ స్పేసెస్ ప్రోగ్రామ్తో షాబాద్లోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ లెర్నింగ్ ఫలితాలను పెంచడానికి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించడానికి, పిల్లలను శక్తివంతం చేయడానికి అద్భుతమైన అవకాశమన్నారు.

# 3500 మంది రన్నర్స్తో ఐదో వేవ్రన్

## - ముఖ్య అతిథి జయేష్ రంజన్ జెండా ఊపి ప్రారంభించారు







హైదరాబాద్, మేజర్ న్యూస్ : హైదరాబాద్లోని ప్రముఖ ఐటీ సెజ్ వేవ్రాక్లో ఐదో 'వేవ్రన్' అయిన మినీ మారథాన్ను ఉత్సాహపూరిత వాతావరణంలో శనివారం నిర్వహించారు. ఈ 'వేవ్రన్' ను ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఐ సీ, ఐటీ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ జెండా ఊపి ప్రారంభించారు. ఇందులో 3500 మందికి పైగా రన్నర్స్ పాల్గొన్నారు. ఈ రన్లో అన్ని వయసుల వారు 10కే, 5కే, 3కే కేటగిరీ పరుగులో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ రన్ ద్వారా 'అనుసంధానం, స్థిరత్వం' అనే అంశంపై సందేశం ఇచ్చారు. ఈ ఏడాది రన్ థీమ్ 'సమానత్వానికి లింగం లేదు'. ఈ సందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ ఈ వేవ్ రన్ అద్భుతమైన ప్రోగ్రామ్ అన్నారు. కోవిడ్కు ముందు కొన్ని సంవత్సరాలు ఈ రన్ను హోస్ట్ చేశారన్నారు. కోవిడ్ అనంతరం ఈ పరుగును తిరిగి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ పరుగుకు అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. 3కే, 5కే, 10కే విభాగాల్లో వేలాది మంది ఈ రన్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ రన్లో అధిక మంది ఇక్కడ ఉద్యోగులు, తమ పిల్లలు, కుటుంబాలతో పాల్గొనడం అభినందించదగ్గ విషయమన్నారు. జీవన విధానంలో స్త్రీ, పురుషుల సమానత్వం అనే గొప్ప లక్ష్యంతో ఈ రన్ నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా వేవ్రాక్ సీనియర్ డైరెక్టర్, హెడ్ (ప్రాపర్టీ మేనేజ్మెంట్) కల్నల్ సంజయ్ భరద్వాజ్ మాట్లాడుతూ వేవ్రాక్ కొన్నేళ్లుగా ఈ రన్ని నిర్వహిస్తోందన్నారు. కోవిడ్ కారణంగా అంతరాయం ఏర్పడిందని చెప్పారు. ప్రతి ఏడాది ఏదో ఒక సామాజిక విషయానికి మద్దతు ఇస్తున్నామన్నారు. ఈ ఏడాది 'లింగ సమానత్వం' కారణాన్ని సమర్థిస్తున్నామని తెలిపారు. అందుకే రన్ థీమ్ 'సమానత్వానికి లింగం లేదు' అన్నారు. ఈ రన్లో ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఎలక్ట్రిక్ బైక్లు వంటి బహుమతులు అందజేశామని తెలిపారు.

# హ్యాంస్ టెక్ కాలేజ్ లో కనుల విందుగా వార్షిక ఫోటో ఎగ్జిబిషన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: క్రియేటివ్ ఎడ్యుకేషన్లో ప్రముఖ సంస్థ అయిన హామ్స్టెక్ కాలేజ్, తన వార్షిక ఫోటోగ్రఫీ ఈవెంట్ అయిన పిక్సెల్ పర్ఫెక్ట్ విజువల్ స్టోరీలను విజయవంతంగా నిర్వహించింది. ప్రతిభ తో రూపొందించిన అసాధారణ ప్రదర్శన అతిథులు మరియు న్యాయనిర్ణేతలను విశేషంగా ఆకట్టుకుంది . పంజాగుట్ట , నాగార్జున హిల్స్లోని హామ్స్టెక్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ ఔత్సాహికులు మరియు పరిశ్రమ నిపుణులను ఒక రోజులో దృశ్యమానమైన కథలు మరియు కళాత్మక వ్యక్తీకరణలతో చూపరులను అమితంగా ఆకట్టుకుంది. విద్యార్థులు తమ పోటీతత్వానికి అనుగుణంగా తీసిన ఛాయచిత్రాలు మరియు వారి సృజనాత్మక నైపుణ్యానికి గుర్తింపుగా నిలుస్తుందని న్యాయ నిర్ణేతలుగా వచ్చిన వారు తెలిపారు. ఈ ఈవెంట్లో ఫ్రేమ్ల యొక్క అద్భుతమైన సేకరణలను ప్రదర్శించారు. ఉత్కంఠభరితమైన ప్రకృతి దృశ్యాల నుండి అధివాస్తవిక పోర్ట్రెయిట్ల వరకు, స్నాప్షాట్లు పాల్గొనేవారి దృక్పథం మరియు నైపుణ్యం యొక్క లోతును ప్రతిబింబిస్తాయన్నారు. సంస్థ వారి సృజనాత్మకత యొక్క సరిహద్దులను ముందుకు తీసుకురావడానికి వారిని ప్రోత్సహించే లక్ష్యంతో ఒక అవార్డు వేడుకతో పాల్గొనేవారి విజయాలను జరుపుకుంది. హ్యామ్స్ టెక్ పరిశ్రమ యొక్క అత్యుత్తమ నైపుణ్యాభివృద్ధి కి తోడ్పాటు నీ అందిస్తూ వారి ప్రతిభను మరియు నెట్వర్క్ను ప్రదర్శించడానికి డైనమిక్ ప్లాట్ఫారమ్ గా నిలుస్తుందని విద్యార్థులు అన్నారు. రోజు చివరిలో, పిక్సెల్ పర్ఫెక్ట్ ఆకట్టుకునే కథలను వివరించేలా చూసింది మరియు ప్రేక్షకులకు సరైన భావోద్వేగాలను కలిగించిందని న్యాయ నిర్ణేతలు తెలిపారు.

# శివ సాయి నగర్ అధ్యక్షుడిగా ఎంపల్లి పద్మారెడ్డి మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నిక



కాప్రా,మేజర్ న్యూస్:చర్లపల్లి డివిజన్ శివ సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎంపల్లి పద్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 12వ తేదీ మంగళవారం నుంచి ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై శుక్రవారం రోజుతో ముగిసింది. చివరి రోజైన శుక్రవారం వరకు వారు కాకుండా ఇతరులు ఎవరు నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో వారు పోటీ లేకుండా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కొండగళ్ల అశోక్ ఉపాధ్యక్షులుగా కాసుల సురేష్ గౌడ్ నారా నరసింహులు కోశాధికారిగా సరికొండ రమేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ పూర్తిస్థాయి సంక్షేమ సంఘం కమిటీని ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముందు ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సాయంత్రం సంక్షేమ సంఘం భవనంలో కాలనీవాసులతో పాటుగా వాసవి శివ నగర్, నాగార్జున నగర్, శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ తదితర కాలనీల ప్రతినిధులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.



టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ మాజీ యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ బిన్ జహంగీర్ శుభాకాంక్షలు తెలిపారు.

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్

# ఇన్నేళ్లకు జర్నలిస్టులకు విముక్తి కలిగింది

## ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకుందాం



అందోల్ మేజర్ న్యూస్ జర్నలిస్టుల ఐక్యతను, స్వేచ్ఛ ఉనికిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సంగారెడ్డి జిల్లా ఆందోలు జర్నలిస్టు సంఘాల నాయకులు అన్నారు. పాత్రికేయ విలువలను కాపాడుకోవాలనే ఉద్దేశంతో శుక్రవారం జోగిపేట పట్టణంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో జర్నలిస్టులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ నాయకులు రాంబాబు, సంజీవ్, రాజులు మాట్లాడుతూ..జర్నలిస్టులకు సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవాలను రాస్తే దాడులు, కేసులు, అణిచివేతలు వంటివి జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. జర్నలిస్టులంతా ఐక్యతగా ఉండి జర్నలిజాన్ని కాపాడుకుందామని, ఎవరికి ఏ ఆపద ఉన్న అందరం ముందుండి సమస్యలని మనమే పరిష్కరించుకుందామన్నారు. అని యూనియన్లకు, రాజకీయ పార్టీలకు ఎలాంటి సంబంధం లేకుండా కేవలం జర్నలిస్టుల ఐక్యత, ఒక యూనిటీ కోసమే ఈ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని వారు వివరించారు. ఈ సమావేశంలో పి.సంతోష్, డి.రాజేశ్వర్, చాపల సత్యం, మెట్టు రమేష్, చంద్రశేఖర్(రాజు), జి.సంతోష్, అశోక్ గౌడ్, జి.కుమార్, షాహిద్ పాషా, మధు, సందీప్, మన్నె రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# అదనపు గదుల నిర్మాణంకు భూమి పూజ









సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా ఆత్నూర మండలంలోని సిరిపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు మూడు అదనపు గదుల నిర్మాణం కు భూమి పూజ చేశారు. ఓసాట్ (వన్ స్కూల్ ఎట్ ఏ టైం ) ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,మేడవన్ (మెదక్ డిస్ట్రిక్ట్ వాలంటరీ ఏజెన్సీస్ నెట్వర్క్ ) వినతి మేరకు ,ప్రేమతి సాఫ్ట్వేర్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ ,డొనేషన్ ద్వారా మూడు తరగతి గదుల నిర్మాణానికి గాను భూమి పూజ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రేమది సాఫ్ట్వేర్ ప్రైవేట్ లిమిటెడ్ వారు చేస్తున్న డొనేషన్ చాలా అభినందియనమని ప్రభుత్వ పాఠశాలలకు ఇలాంటి సాయం చేయడం చాలా గొప్ప నిర్ణయమని వారిని అభినందించారు.. ఈ కార్యక్రమంలో ఎం ఇ ఓ వెంకట నరసింహులు , మేడవన్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి ,ఓసాట్ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి , వెంకటనారాయణ రెడ్డి , ప్రేమతి సాఫ్ట్వేర్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ సభ్యులు హరీష్ , ఆయుష్ , సోమనాథ్ ,కన్సల్టెంట్ శాంతి ప్రియ , గ్రామ సర్పంచ్ మచ్చ విజయలక్ష్మి నరేందర్ , మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి బి. ఉమారాణి ,ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది

# దివ్యంగులి అన్ని రంగాలలో రాణించాలి

## – అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలను శుక్రవారం స్థానిక ఇందిరా గాంధీ స్టేడియంలో ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు హాజరైయ్యారు . ఈ సందర్భముగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికి మాత్రమే , కాని సంకల్పానికి కాదని , దివ్యంగులు అన్ని రంగాలలో రాణించేలా పట్టుదలతో ఉండాలని అన్నారు .దివ్యంగులకు ఏదైనా సమస్యలు ఉన్న పరిష్కరిస్తామని తెలిపారు. దివ్యంగులు ఎందులోనూ తక్కువగా ఉండకూడదని, అందరూ ప్రభుత్వ పతకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . మానసిక వికలాంగులకు, శారీరక వికలాంగులకు చెవిటి మూగ , అంధత్వము గలవారికి ఈ నెల 13 న నిర్వహించిన క్రీడాపోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతులు జిల్లా అదనపు కలెక్టర్ అందజేశారు. అంతకు ముందు ధ్యాంచంద్ చౌరస్తా నుండి ఇందిరా గాంధీ స్టేడియం వరకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ,బ్రహ్మాజీ , ఏసిడిపిఓ, వెంకటరమణమ్మ , కార్యదర్శి పద్మలత, దివ్యాంగుల సంఘం జిల్లా నాయకులు మరియు జిల్లాలోని అన్ని గ్రామాల దివ్యాంగులు, మరియు డిడబ్ల్యుఓ ఆఫీస్ సిబ్బందిపాల్గొన్నారు

## శబరిమల మహాపాదయాత్ర పూర్తి చేసిన అయ్యప్ప భక్తులకు ఘన స్వాగతం

సంగారెడ్డి మేజర్ న్యూస్ : శబరిమల శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం వరకు రాము గురుస్వామి ఆధ్వర్యంలో రెండవసారి మహా పాదయాత్ర పూర్తి చేసుకొని వచ్చిన గురుస్వాములకు సంగారెడ్డి పట్టణంలో శుక్రవారం సాయంత్రం ఘనస్వాగతం పలికారు. పోతిరెడ్డిపల్లి చౌరస్తాలని హనుమాన్ దేవాలయం వద్ద నుంచి శ్రీ నవరత్నాల దేవస్థానం వరకు ర్యాలీగా అయ్యప్ప భక్తులు వెళ్లారు. శ్రీ నవరత్నాల దేవస్థానంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలను జరిపించారు. దారి పొడవున అయ్యప్ప పాటలు పాడుతూ గురించి స్వాములు ముందుకు సాగారు.



# చలో మెదక్ విజయవంతం చేయండి

## – నాలుగవ రోజుకు చేరిన పోస్టల్ ఉద్యోగుల సమ్మె



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: డిమాండ్ల సాధనకు గ్రామీణ డాక్ సేవకులు చేపట్టిన సమ్మె శుక్రవారం నాలుగవ రోజుకు చేరింది. సిద్దిపేట జిల్లా ప్రధాన తపాలా కార్యాలయం ముందు జిడిఎస్ ఉద్యోగులు బైఠాయించి సమ్మె కొనసాగించారు ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు రోజులుగా జేవీఎస్ ఉద్యోగులు సమ్మె చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అన్నారు శనివారం చలో మెదక్ కార్యక్రమం చేపట్టి సూపర్డెంట్ ఆఫ్ పోస్టల్ ఆఫీసును ముట్టడి చేస్తున్నట్లు వెల్లడించారు ఉమ్మడి మెదక్ జిల్లాలోని జిడిఎస్ ఉద్యోగులందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు.

# విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి



చేగుంట మేజర్ న్యూస్:–గృహంలో వినియోగించే మీటర్ నుండి విద్యుత్ సరఫరా రెండు రోజుల నుంచి కాకపోవడంతో దానిని సరి చేసే క్రమంలో విద్యుత్ షాక్ తగిలి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బోనాల గ్రామంలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని బోనాల గ్రామానికి చెందిన దేశ బోయిన డాకయ్య తన ఇంటిలో విద్యుత్ సరఫరా కావడం లేదని కొండల్ రెడ్డి అనే వ్యక్తిని పిలిచి సరి చేస్తున్నాడు. రేకుల ఇంటి పైకి ఎక్కి సర్వీస్ వైర్ ను తీస్తుండగా ,సర్వీస్ వైర్ విద్యుత్ తీగలు తేలి ఉండడంతో ,విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు డాకయ్యకు భార్య ,ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# మాజీ మంత్రిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



బెజ్జంకి,సూర్యన్యూస్: మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్,తన్నీరు గౌతమ్ రావుతో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బోయినిపల్లి శ్రీనివాస్ రావు శుక్రవారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటమి పై అధైర్య పడొద్దని,ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని తెలిపారు. బీఆర్ఎస్ శ్రేణులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపునకు కష్టపడి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు రేవోజు శ్రీనివాస్,నాంపెల్లి శంకర్,బీఆర్ఎస్ నాయకులు కవ్వంపల్లి శ్రీనివాస్,ఆశం బాబు,బండిపెల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.